www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 27 ఏప్రిల్ 2023



'నాడు -నేడు' పనుల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలల్లో జరుగుతున్న "నాడు-నేడు" అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నాడు- నేడు పనుల పురోగతిపై నగర పాలక సంస్థ మున్సిపల్ హైస్కూలు, అప్పర్, ఎలిమెంటరీ, ఉర్దూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. పాఠశాలల వారీగా జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి పనుల పురోగతిని కమిషనర్ హెచ్.ఎమ్ లను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పురోగతిపై కలెక్టర్ ప్రతిరోజూ సమీక్షలు నిర్వహిస్తున్నారని, పనుల కోసం మంజూరు చేసిన నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత శాఖల ఉన్నతాధికారులను సంప్రదించి పనులు పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈలు సంజయ్, చంద్రయ్య పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కమిషనర్

ఇరిగేషన్ కార్యాలయం వద్ద నిరసన..!

వైసిపి నేతలు కోట్లు మింగుతున్నారు -ఆధారాలు బయటపెట్టండి : టిడిపి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇరిగేషన్‌శాఖలో వైసిపి నేతలు కోట్ల రూపాయలు కొల్లకొడుతున్నారని, ఇరిగేషన్ అధికారులు వివరాలు ఇవ్వడానికి ముందుకు రావడంలేదని టిడిపి నేతలు విమర్శించారు. బుధవారం హరనాథపురంలోని ఇరిగేషన్ ఎస్ఇ కార్యాలయాన్ని టిడిపి నేతలు ముట్టడించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుంచి భారీగా ఎస్ఇ కార్యాలయం వరకు చేరుకున్నారు. అక్కడ కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఇ కృష్ణమోహన్‌తో నేతలు మాట్లాడారు. పది రోజుల సమయంలో తాము అడిగిన వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాము ఆడిగినా అధికారులు సమాచారం ఇవ్వడానికి ముందుకు రావడం లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా పనులు, నిధులు, బిల్లుల వివరాలు పది రోజుల్లో బయటపెట్టకపోతే జిల్లా వ్యాపితంగా రైతులతో వచ్చి ముట్టడిస్తామన్నారు. అంతనకు ముందు వైసీపీ నాయకులు, ఇరిగేషన్ అధికారుల అవినీతికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. దారిపొడవునా హోరెత్తిన నినాదాలు చేశారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇరిగేషన్ ఎస్ఇ కష్ణమోహన్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. కార్యాలయం ఆవరణలో ఫ్లెక్సీలు వేసి అవినీతి బాగోతం బయటపెట్టారు. అల్లీపురంలోని అక్రమ లేఅవుట్ లో కోట్ల విలువైన ఇరిగేషన్ స్థలాలు ఆక్రమణకు గురైతే ఏం చేస్తున్నారని టిడిపి నేతలు నిలదీశారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రచారం చేసుకుంటూ తట్ట మట్టి ఎత్తకుండానే బిల్లులు చేసేసుకుంటున్నారని విమర్శించారు. అవినీతి బయటపడుతుందని రెగ్యులర్ ఫండ్స్, ఎఫ్.డీ.ఆర్, ఓ అండ్ ఎం, ఎన్ఆర్ఈజీఎస్, డ్రెయినేజీ ఫండ్స్‌లో ఏ ఒక్క పని వివరాలను బయటపెట్టడం లేదన్నారు. కనుపూరు కాలువ పరిధిలో పనులు చేయకుండానే రూ.30 కోట్లు తినేశారని మేం చెబితే వైసిపి నేతలు కాదు రూ.43 కోట్లు అని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆ పనుల వివరాలను బయటపెట్టాలని ఆర్టీఐ ద్వారా కోరితే వెయ్యి పేజీలకు రూ.2 వేలు డీడీ కట్టించుకున్నారన్నారు. కేవలం 185 పేజీలు మాత్రమే ఇచ్చి రూ.1630 వెనక్కి ఇచ్చేశారన్నారు. టిడిపి ప్రభుత్వంలో వైసిపి నేతలు సీబుక్‌లు పరిశీలించారని, ఇప్పుడు సమాచారం ఇవ్వడానికి బయపడిపోతున్నారన్నారు. అవినీతి అక్రమాలు ఒక్క సర్వేపల్లి నియోజకవర్గానికే పరిమితం కాలేదని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఇదే జరుగుతుందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వైసిపి నేతలకు చాలెంజ్ విసిరారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పాశం సునీల్ కుమార్, కంభం విజయరామిరెడ్డి, నెలవల సుబ్రహ్మణ్యం, ఇన్ ఛార్జీలు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు, పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, బొమ్మి సురేంద్ర, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రావూరు రాధాకష్ణమనాయుడు, వేనాటి సతీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఎస్ఇని నిలదీస్తున్న టిడిపి నేతలు సోమిరెడ్డి, బీద

ఇంటర్ ఫలితాలు విడుదల..!

ప్రథమ సంవత్సరం 67 శాతం - రెండో సంవత్సరం 77 శాతం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఇంటర్ ప్రథమ, దిత్వీయ సంవత్సర ఫలితాలు బుధవారం రాత్రి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. సాయంత్రం 5 గంటలకే పలితాలు విడుదల చేస్తారని చెప్పడంతో విద్యార్థులు ఆశగా నెట్ సెంటర్స్, సెల్‌ఫోన్లలో ఎదురుచూశారు. సాంకేతిక సమస్యల కారణంగా 6.30 గంటలకు మంత్రి ఫలితాలు విడుల చేశారు. నెల్లూరు జిల్లా ప్రథమ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలిచింది. రెండో సంవత్సర ఫలితాల్లో నాలుగో స్థానంలో నిలిచింది. పరీక్షలు మార్చి 15నుంచి ఏప్రిల్ 4 వతేదీ వరకు నిర్వహించారు. ప్రథమ సంవత్సరంలో 67 శాతం, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 77 శాతం మంది విజయం సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 25,535 మంది పరీక్షలకు హాజరయ్యారు. 17,042 మంది విజయం సాధించారు. మొత్తం ఫలితాల్లో 67 శాతం నమోదైంది. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 22,789 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 17,438 మంది విజయం సాధించారు. 77 శాతం ఫలితాలొచ్చాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో రాష్ట్రంలో జిల్లా నాలుగో స్థానంలో నిలిచింది.

రీ కౌంటింగ్, వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోండి

వరప్రసాద్- ఆర్ఐఒ

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు వచ్చాయని, విద్యార్థులు రీ కౌంటిగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 27 నుంచి మే 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్షలు తప్పిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 1 వరకు నిర్వహిస్తామని, విధి విధానాలు తెలియజేస్తాం. పరీక్ష ఫీజు మే 3 చివరి తేదీ,. విద్యార్థులు గమనించి అందుకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలి.

వరప్రసాద్- ఆర్ఐఒ

బిజెపిని ఓడిద్దాం..దేశాన్ని కాపాడుకుందాం..

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

నెల్లూరు : ప్రధాని మోడీని గద్దెదింపి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్ పిలుపునిచ్చారు. నెల్లూరు 53.54డివిజన్ల శాఖల ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి కాలనీ మసీదు సెంటర్‌లో ప్రచార భేరి బహిరంగ సభ ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్ మాట్లాడుతూ నేడు కేంద్రంలోని పాలకులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీ కరించడం చేయడం దారుణమన్నారు. ప్రజలపై ధరల భారాలను మోపడం, రాజ్యాంగానికి మూల స్తంభాలైన ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం లాంటి గొప్ప విలువలను కాలరాస్తున్నారన్నారు. ప్రజలు తినే తిండి పై ఆంక్షలు విధిస్తున్నారని, మత విభజన చేస్తూ విద్వేషాలకు పాల్పడుతు న్నారన్నారు. దీంతో దేశంలోని మైనారిటీలకు ప్రమాదం ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద విధానాలను అనుసరిస్తున్న మోడీని ఇంటికి సాగనంపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.నాగేశ్వర రావు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, కె. పద్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె రషీద్, 53, 54 డివిజన్లో శాఖ కార్యదర్శులు ఎస్ వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్ మహ్మద్, షేక్ ఫయాజ్, పాల్గొన్నారు.

బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై మోడీని ఇంటికి సాగనంపాలని కోరుతూ సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఆటోనగర్. ఫేస్ వన్. ఫేస్ టు. ప్రాంతాల్లో పర్యటిస్తూ కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండా ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎం సుధాకర్. ఈశ్వర్ రెడ్డి. వై రంగయ్య. నారాయణరెడ్డి. నరసింహులు. ప్రసాద్, రామకృష్ణ, నారాయణ. కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దేవరపాలెంలో ... సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచార బేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధ వారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించడం దారుణవన్నారు. సిపిఎం రూరల్ మండల కమిటీ సభ్యులు యెగ్గోలు. భాస్కర్, ఐఎంఎల్ డిపో నాయకులు ఏటూరు సాంబయ్య, శివకు శంకరయ్య, కే మురళి, ఎగ్గోలు చిట్టిబాబు, సిహెచ్ కిరణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

సభకు హాజరైన జనం

దేవరాపాలెంలో..

వివాద రహితుడు 'బిఎస్ఆర్'

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

రాజకీయాల్లోనూ, వైద్యవత్తిలోనూ హుందాగా వ్యవహరించి ఒక మహోన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా స్వర్గీయ బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి పేరు గడిచారని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలో బుధవారం బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అధ్యక్షతన స్వర్గీయ డాక్టర్ బొమ్మిరెడ్డి సుందర రామిరెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకయ్య నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సుందర రామిరెడ్డి వివాద రహితుడుగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అందరిని కలుపుకుపోయే మనస్తత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు. క్రమశిక్షణ అంకితభావం సేవ భావం అలవర్చుకున్నారని సాదాసీదా వ్యక్తిగా ప్రజల హదయాలలో నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి మాట్లాడుతూ సుందర రామిరెడ్డి నైతిక విలువలు కలిగిన వ్యక్తి అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ సుందర్ రామిరెడ్డి ఓ విలక్షణమైన వ్యక్తి అన్నారు. ఫీజులు లేకుండా ప్రజలకు వైద్య సేవలు అందించిన వ్యక్తి అన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సుందరన్న అంటే నిరాడంబరుడు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మెట్రప్రాంత ఆశాజ్యోతి గా నిలిచారన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి సుందర్ రామిరెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవకుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శేషారెడ్డి మున్సిపల్ చైర్మన్ వెంకట రమణమ్మ ,మాజీ ఎమ్మెల్యేలు శ్రీహరి నాయుడు ,కష్ణయ్య నాయుడు, టిడిపి నాయకులు గుంటూరు మురళి కన్నబాబు, బొమ్మిరెడ్డి రాజేంద్రనాద్ రెడ్డి , తారక్ నాథ్ రెడ్డి , తుమ్మల చంద్రారెడ్డి పులిమి శైలజా రెడ్డి, కేతా విజయబాస్కర్ రెడ్డి , పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్ర పతి వెంకయ్యనాయుడు

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి తనిఖీ

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఎసిబి అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. ఎసిబి డిఎస్పి జెఎస్ఆర్ మోహన్ రావు ఆధ్వర్యంలో నలుగురు సిఐలతో కూడిన 11 మంది సిబ్బంది బందం తనిఖీలు నిర్వహించింది. రూ. లక్షా, 30 వేల నగదు ఉన్నట్లు గుర్తించారు. సబ్ రిజిస్టర్ సెలవులో ఉన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్త తనిఖీలల్లో భాగంగాతనిఖీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

'సోమిరెడ్డి' పరామర్శ

వెంకటాచలం : మండలంలోని తిక్కవరప్పాడు పంచాయతీ పరిధిలోని మలుగుంట సంఘంలో పోట్లూరు మొలకమ్మ, పాముల మల్లికార్జున్ కుటుంబాలను బుధవారం మాజి మంత్రి సోమిరెడి చంద్ర మోహన్ రెడ్డి పరామర్శంచారు. పొట్లూరు మొలకమ్మ ఆమె ఉత్తర క్రియల్లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, తిరుపతి పార్లమెంటు రైతు విభాగం అధ్యక్షులు రావూరి రాధాకష్ణమనాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు రాచగిరి శ్రీనివాసులు, పత్ర శీనయ్య, రాచగిరి రమణయ్య ఉన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

పొదలకూరు : మండలంలోని లింగంపల్లికి చెందిన పలు కుటుంబాలు బుధవారం టిడిపి చేరాయి. మాజీ సమితి అధ్యక్షులు క్రీస్తు శేషులు డేగా రామపిచ్చిరెడ్డి మనుమడు డేగా యశ్వంత్ రెడ్డితో పాటు, సీనియర్ నాయకులు రమణారెడ్డి, కొంగి రాధయ్య మరికొందరు నాయకులు అల్లీపురం లోని మాజీ మంత్రి సోమిరెడ్డి నివాసంలో బుధవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పొదలకూరు పెద్ద చెరువు సాగు నీరు సంఘం మాజీ అధ్యక్షులు పెనుమల్లి జనార్ధన్ రెడ్డి, టిడిపి నేతలు బోగోలు భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎరువుల వినియోగంపై అవగాహన

తోటపల్లిగూడూరు : నానో డిఎపి ఎరువుల వినియోగానికి కేంద్రం అనుమ తులిచ్చిం దని కేంద్ర ఎరువుల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ట్విట్టర్‌లో పేర్కొన్నట్లు ఇఫ్కో జిల్లా మేనేజర్ వి.ఆర్. లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు. గురువారం నరుకూరు రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారి యు గీతాకుమారి ఆధ్వర్యంలో నానో డిఎపిపై టివి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రైతులు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్, గీతాకుమారితో కలిసి ఇఫ్కో ప్రతినిధి లక్ష్మీ నారాయణ వీక్షించారు. ఆర్‌బీకే వీఏఏలు, ఇఫ్కో ట్రైనీ సతీష్ ఉన్నారు.

డిఎస్‌పి బదిలీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు డిఎస్‌పి కండే శ్రీనివాసులు బదిలీ అయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా కండే శ్రీనివాసులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలతో మంచి సంబంధాలు కలిగి పోలీసులు ఫ్రెండ్లీగా వ్యహరించేలా చర్యలు తీసుకున్నారు. నూతన డిఎస్‌పిగా రామచంద్రా రానున్నారు. ఆయన రేణిగుంట నుంచి ఇక్కడికి రానున్నారు.

పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ కార్యక్రమం పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు కందుకూరు డిప్యూటీ డిఎమ్, హెచ్ ఓ డాక్టర్ ఎం. ప్రియం పట్టణంలోని తూర్పు వడ్డిపాలెం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహిం చారు. క్షయ వ్యాధిగ్రస్తునకు మొదట పోషకాహారం, నిత్యావసరాలు బుధవారం పంపిణీ చేశారు. పట్టణ వైద్యధికారి డా. బ్యూలా గ్రేస్ టీ బి సూపర్వైజర్ కే. శ్రీమన్నారాయణ, టీబి హెల్త్ విజిటర్ జి. మంజుల ఎం పి హెచ్ ఈ ఓ షేక్ ఆరిఫుల్లా, హెల్త్ సూపర్వైజర్ ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటా వైసిపి ప్రచారం

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని భీమవరం సచివాలయం -2లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా సర్వే నిర్వహించారు. యజమానుల అంగీకారం మేరకు జగనన్న స్టిక్కర్లను అంటించారు. వైసిపి నాయకులు చీమకుర్తి కష్ణారెడ్డి, భీమవరం 2 సచివాలయ కన్వీనర్ ఆలూరి రమేష్ ,గహసారథులు తాటిపర్తి ప్రమీల, ఆలూరి మాల్యాద్రి , మనోహర్ బాబు, డొక్కా మేరమ్మ, శెట్టిపల్లి బోడెమ్మ ఉన్నారు.

చెత్త సేకరణకు కార్యాచరణ

నెల్లూరు : నగరంలోని అన్ని ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, తొలగించి నీటి పారుదలకు అంతరాయం లేకుండా చూడాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం పరమేశ్వరి నగర్, పాత మున్సిపల్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యాచరణను ఆయన పరిశీలించారు. ఉయ్యాల కాలువ, రామిరెడ్డి కాలువల్లో పేరుకున్న వ్యర్థాలను గమనించిన కమిషనర్ గ్యాంగ్ వర్క్ ద్వారా కాలువల పూడికతీత పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య ఉన్నారు.

మేయర్‌పై దాడి అమానుషం

గిరిజన, ప్రజాసంఘాల ఐక్య వేదిక ధర్నా - పలువురు సంఘీభావం

ప్రజాశక్తి-నెల్లూరు

కార్పొరేషన్ సర్వసభ్య సమావేశ మందిరంలో మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్ పట్ల అమానుషంగా వ్యవహరిస్తూ దాడికి ప్రయత్నించిన కార్పొరేటర్లను తక్షణమే అరెస్టు చేయాలంటూ గిరిజన, ప్రజాసంఘాల ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ ఎదుట గిరిజన, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఐద్వా, ఆవాజ్, డివైఎఫ్ఐ, కె.వి.పి.ఎస్, గిరిజన సంఘాలు, జనసేన నేతలు హాజరై తమ సంఘీభావం తెలిపారు. మూడు గంటల పాటు ధర్నా చేసినా అధికారుల నుంచి స్పందన కానరాకపోవడంతో గిరిజ, ప్రజాసంఘాల నాయకులు కలెక్టరేట్ ఆవరణంలోకి చొచ్చుకొని వెళ్లి తిక్కన ప్రాంగణం వరకు చేరుకున్నారు. పోలీసు బలగాలు గిరిజన, ప్రజాసంఘాల నాయకులను అడ్డుకున్నారు. కలెక్టరేట్ ఎదుట గిరిజన, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు చేసిన ధర్నా శిబిరానికి అధ్యక్షత వహించిన గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య మాట్లాడుతూ నగర ప్రథమ పౌరురాలైన గిరిజన మహిళపై సహచర కార్పోరేటర్లు దాడికి పాల్పడటం దారుణమన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి నాయకురాలు షేక్ మస్తాన్‌భీ , కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరి తిరుపాలు, డివైఎఫ్ఐ నాయకులు నరసింహ, సిపిఐ నాయకులు సిరాజ్, జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి గిరిజన మహిళా మేయర్‌పై స్వపక్ష కార్పోరేటర్లు ఒక పథకం ప్రకారం దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. పోలీసులకు చిత్త శుద్ధి ఉంటే దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేసి తమ నిజాయితీని చాటుకోవాలన్నారు. ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి ఎస్‌కె మస్తాన్ బి

వైసిపి పాలనపై ప్రజలు సంతృప్తి : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు : వైసిపి పాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల నేషనల్ ఛానల్స్ నిర్వహించిన ఓ సర్వేలో వైసిపి 25 స్థానాలను వైసిపి గెలుచుకుంటుందని తేలిందని, రాష్ట్రంలో 'కుప్పం' నియోజకవర్గంతో సహా 175 అసెంబ్లీ స్థానాలకు 175 స్థానాలు గెలిచి తీరుతామన్నారు. ఆత్మకూరు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంఎల్‌సిలు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి, మేరిగ మురళి, డిసిసిబి చైర్మన్ వీరచలపతి, డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, వైసిపి సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి , కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి పలు సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

హత్య కేసులో నిందితులు అరెస్టు

నెల్లూరు : వెంకటేశ్వరపురంలో రంజాన్ రోజు చోటు చేసుకున్న హత్య ఘటనకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నవాబుపేట పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ టి.వి.సుబ్బారావు వివరాలు వెల్లడించారు. మృతుడు తండ్రి బాబు చేసిన ఫిర్యాదు మేరకు నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించామన్నారు. ఈ విచారణలో ఇద్దరు నిందితులు జనార్ధన్‌రెడ్డి కాలనీకి చెందిన వారు కాగా ఒక నిందితుడు వెంకటేశ్వరపురం ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించామన్నారు. షేక్ మాజ్ అలియాస్ మహమ్మద్ మాజ్, షేక్ సౌద్ అలియాస్ మహమ్మద్ సౌద్, షేక్ షఫీలు మృతుడితో కలిసి రెండేళ్ల కిందట క్రికెట్ ఆడే సమయంలో ఏర్పడ్డ వివాదం కారణంగా ఈ హత్య చోటు చేసుకుందన్నారు. ముగ్గురు నింది తులను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామన్నారు.

'ఉపాధి' లక్ష్యంగా ముందుకు సాగాలి

ప్రజాశక్తి -కందుకూరు : ప్రతి విద్యార్థి ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా పది మందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్లరామయ్య ఆకాంక్షించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్ఇ) ఫైనల్ లియర్ విద్యార్థులు బుధవారం రామయ్య ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు. స్టార్ట్ ఆఫ్ మినీ కార్పొరేట్ కంపెనీలు, చిన్న పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వ అనుమతులు బ్యాంకుల ఆర్థిక సాయం, తదితర మౌలిక అవసరాల సమకూర్చుకోవడంలో అవసరమైన సహాయ సహకారాలను తాము అందజేస్తామని అభయమిచ్చారు. సాంకేతిక సలహాలను కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ ప్లేస్మెంట్ విభాగం నుంచి ఆందుకోవచ్చున్నారు. కళాశాల నుంచి తమ కుటుంబాలకు అందిన వ్యక్తిగత సహాయాలను కొంతమంది అధ్యాపకులు భావోద్వేగంతో ప్రస్తావిం చడాన్ని రామయ్య స్పందిస్తూ ప్రకాశం అంటే ఒక కుటుం బమని, అది తమ బాధ్యతగా నిర్వర్తించడం సర్వసాధా రణమన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కాలేజీ విజయాల బలం అంతా నైపుణ్యాల బలం కలిగిన అధ్యాపకు లేనని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్.రవికుమార్, సిఎస్ఇ హెచ్ఓడి ఎం.ఎం. రాయుడు, ఐ.టి హెచ్ఓడి కే.సుబ్బారెడ్డి, ఎన్ మాధవరావు కె.శ్రీహరి,కె మోహన్ రావు, డాక్టర్ దిలీపు మాట్లాడుతూ క్రమశిక్షణలో ప్రకాశం నిర్వహణ అద్భుతమన్నారు. కరస్పాండెంట్ రామయ్యను విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.

విడ్కోలు కార్యక్రమంలో విద్యార్థులతో కంచర్ల రామయ్య

నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజీ అందజేయాలి : సిపిఎం

నెల్లూరు : తక్షణమే నాన్ ఫిషర్‌మెన్ ప్యాకేజిని వెంటనే పంపిణీ చేయాలని ఆ ప్రాంత సిపిఎం కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం ఈ మేరకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య ముత్తుకూరు తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో దాదాపుగా 20 పంచాయతీలున్నాయన్నారు.ఈ పంచాయతీల్లో అర్హులైన ఫిషర్‌మెన్లందరికీ రోజుకు రూ.123లు చొప్పున 350 రోజులకు లెక్కగట్టి రూ.43,050 అధికారులు అందజేయాల్సి ఉందన్నారు. దానిని ప్రభుత్వం అందజేయకుండా ఉంటే సిపిఎం చేసిన పోరాట ఫలితంగా మండలం మొత్తం రూ.25 వేల చొప్పున ప్యాకేజీ రూపంలో అందజేశారన్నారు. 2019లో సెల్ఫ్‌చెక్కుల పేరుతో కొంత మందికి రూ.14,350లు పంపిణీ చేశారని, మరి కొంత మందికి అది కూడా అందజేయ లేదన్నారు. దీనికోసం తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు స్పందిం చలేదన్నారు 686 మందికి ప్యాకేజీ అందజేయకుండా పూర్తిగా నిలిపివేసి ఉన్నారన్నారు. సమస్యను ఆర్‌డిఒ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. సిపిఎం సినీయం నాయకులు నక్కా రాధయ్య, పట్టపు జయరామయ్య, నాగరాజు, దుంపల ఏడుకొండలు, చేవూరు మల్లికార్జున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గడ్డ అంకయ్య

మంత్రి 'కాకాణి' పరామర్శ

తోటపల్లిగూడూరు : వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ తండ్రి సుబ్రహ్మణ్యం గౌడ్‌ను మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న సుబ్రహ్మణ్యం గౌడ్‌ను చికిత్స కోసం కుటుంబ సభ్యులు నెల్లూరులోని అపోలో వైద్య శాలలో చేర్పించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు చెన్నై తరలించారు. చికిత్స అనంతరం సుబ్రహ్మణ్యం గౌడ్ స్వగ్రామం తోటపల్లిగూడూరు మండలం వరకువిపూడి పంచాయతీ అనంతపురం వచ్చారు. మంత్రి గోవర్ధన్ రెడ్డి సుబ్రహ్మణ్యం గౌడ్ ను కలిసి పరామర్శించారు. ముత్తుకూరు జెడ్పీటిసి నెల్లూరు ప్రసాద్, మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, రవికుమార్ రెడ్డి ఉన్నారు.

పొగాకు వేలం కేంద్రంలో సందర్శన

ప్రజాశక్తి -కందుకూరు : కనిగిరి రోడ్డులో ఉన్న పొగాకు వేలం కేంద్రాన్ని ఐఎఎస్ అద్దంకి శ్రీధర్ బాబు బుధవారం సందర్శించారు. వేలం కేంద్రాన్ని సందర్శించి వేలం ప్రక్రియను వీక్షించారు. కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ పొగాకు రైతులకు మంచి గిట్టుబాటు ధర ఇవ్వాలని సూచించారు. . ఆఫీసు అవరణంలోమొక్కను నాటారు. రీజనల్ మేనేజర్ లక్ష్మణ రావు, వేలం నిర్వహణ అధికారి చైన్ రామ్ మీనా, బోర్డు సిబ్బంది, రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు విచారణ

ప్రజాశక్తి -గుడ్లూరు : మండంలోని రెడ్డిపాలెంలో ఎస్‌సి మహిళపై దౌర్జన్యం చేసిన కేసు విచారించేందుకు కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాసులు సీఐ సుబ్బారావు సంఘటన స్థలానికి వచ్చి బుధవారం విచారణ జరిపారు. అగ్రవర్ణాలకు చెందిన నలుగురు ఎస్‌సి మహిళపై దౌర్జన్యం చేయడమే కాక తన ఇంట్లోకి తనను రానివ్వకుండా తాళం బుర్ర వేసి ఇబ్బంది పెట్టిన ఫిర్యాదు పై కేసు నమోదైంది. ఈ కేసు పై బాధ్యురాలు లక్ష్మీప్రసన్నని విచారించి నమోదు చేసుకున్నారు. మరో రోజు వారిని కూడా విచారిస్తామని డిఎస్‌ఫి తెలిపారు. ఎస్సీ మహిళకు న్యాయం చేస్తామని ఆయన హామీనిచ్చారు.

ఎంఎల్‌సి శ్రీకాంత్‌కు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువ నేశ్వరిని హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఎంఎల్‌సి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఘన విజయం సాధించడం పట్లఎంఎల్‌సి శ్రీకాంత్‌ను ఆమె అభి నందించారు. ఎన్‌టిఆర్ ట్రస్ట్ కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని నారా భువనేశ్వరి శ్రీకాంత్‌కు సూచించారు. ఎంఎల్‌సి శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ ఎన్‌టిఆర్ ట్రస్ట్ లో నారా భువనేశ్వరుని మర్యాదపూర్వకంగా కలవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిడిపి విజయానికి మరింత కష్టపడి పని చేయాలని ఆమె సూచించారని తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపడుతున్న పాదయాత్ర గురించి, పాదయాత్రకు వస్తున్న అనూహ్య స్పందన గురించి చర్చకు వచ్చాయని ఎంఎల్‌సి శ్రీకాంత్ తెలిపారు.

నారా భువనేశ్వరితో ఎంఎల్‌సి శ్రీకాంత్

ఉపాధ్యాయుల సస్పెన్షన్ సరికాదు

ప్రజాశక్తి -కందుకూరు : ఉపాధ్యాయుల చేత బోధనేతర కార్యక్రమాలు చేయిస్తూ పాఠాలు సరిగా చెప్పలేదని వారిని సస్పెండ్ చేయడం తగదని ఫ్యాప్టో నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు విజయవాడలో బుధవారం జరిగిన ఫ్యాప్టో రాష్ట్ర స్థాయి సమావేశంలో ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె మోహన్ రావు, ఫ్యాప్టో చైర్మన్ ఎన్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ సిహెచ్ మంజుల, కార్యవర్గ సభ్యులు కే మోహన్ రావు తిమ్మన్న, చింతల సుబ్బారావు ఇమామ్ బాషా పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నెల్లూరు : ఎపి టిడ్కో గహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిమిత్తం బ్యాంకుల నుంచి వేగంగా రుణ సౌకర్యాలను కల్పించి, గృహాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ విభాగం, మెప్మా, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్ధేశించిన యాక్షన్ ప్లాన్ ను అధికారులంతా పటిష్టంగా అమలు పరిచి లక్ష్యాలను సాధించాలన్నారు. టి.పి.ఆర్.ఓ ప్రసాద్, మెప్మా పి.డి. రవీంద్ర బాబు, హౌసింగ్ డి.ఈ లు శ్రీహరి గోపాల్, దయాకర్ ఉన్నారు.

కారకులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

దళిత అంగన్‌వాడీ తాత్కాలిక సూపర్ వైజర్ నికిత ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.సుజాత, షేక్ రెహానాబేగం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న నికితను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీతారామపురం హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న కార్యకర్త నికిత ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తాత్కాలిక సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తూ క్రమంలో తన అంగన్వాడి కేంద్రాన్ని సజావుగా నిర్వహిస్తుండగా కొందరు కుట్ర పూరితంగా కావాలని వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకొనేంత వరకు తీసుకొచ్చారన్నారు. ఈ ఘటనను అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గా తాము ఖండిస్తున్నామన్నారు. కొన్ని పత్రికల విలేకరులు వారి స్వార్థ స్వప్రయోజనాల కోసం పదేపదే నికితను బెదిరిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేసి ఆత్మహత్య చేసుకునే వరకు తీసుకొచ్చిన వారిపై వెంటనే చర్యలు సుకోవాలన్నారు. పత్రికల్లో వచ్చిన వార్తలు ఆధారాలతో విచారణ జరిపిన సూపర్‌వైజర్లు సంతృప్తి వ్యక్తపరిచి పోయారని తెలిపారు. తూ.తూ. మంత్రంగా విచారణ ఎలా జరుపుతారని సూపర్‌వైజర్లను ప్రశ్నించిన ఆ విలేకరులు మళ్లీ తమ సమక్షంలో విచారణ జరపాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వారికి సంబంధించిన ఆరుగురు అంగన్‌వాడీ లబ్ధిదారులతో కేంద్రానికి రప్పించి కేంద్రంలో అవినీతి జరుగుతుందని చెప్పించడం ఏమిటని ప్రశ్నించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఒంటరిగా మహిళలు ఉన్నప్పుడు వీడియోలు తీయడం బెదిరించడం బాధాకరమన్నారు. గ్రామాల్లో పనిచేసే క్రమంలో టార్గెట్ చేసి ఇలా వార్తా పత్రికల్లో వార్తలు రావడం అవమానకరంగా భావించి ఆ కార్యకర్త సూసైడ్‌కు పాల్పడినట్లు తెలిపారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయని వారు ఈ సందర్భంగా వివరించారు. నికితపై భారీగా కుట్ర చేసి రాజకీయ నాయకుల అండతో కుట్రలు చేసిన విలేకరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎపి అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆమె సూసైడ్ నోట్లో రాసిన వారిపై తప్పనిసరిగా చర్యలు చేపట్టాలని ఎస్ఐ, సిడిపిఒ ఫోన్ ద్వారా అర్జీ రూపంలో వారు కోరారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోకపోతే మళ్లీ అంగన్‌వాడీ కార్యకర్తలు వెల్ఫేర్లు ఇలాంటి సంఘటనలకు గురికాకుండా వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పిడిను కలుస్తామన్నారు. మొదటిగా యూనియన్ నాయకులతో నికిత వారి కుటుంబం సభ్యులను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకుని న్యాయం జరిగేంత వరకు తోడుగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్ ప్రాజెక్ట్ కార్యదర్శి లక్ష్మి, సిఐటియు జిల్లా సభ్యులు గడ్డం నాగేశ్వరావు, రైతు సంఘం నాయకులు, కాకు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలిని పరామర్శిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న నాయకులు

నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం, చలంచర్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహావిష్కరణ గురువారం నిర్వహిస్తున్నట్లు జనప్రకాషిణి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కె.రవీంద్రకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్‌రావు యశ్వంత్‌రావు అంబేద్కర్ విచ్చేయిచున్నారని తెలిపారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు విచ్చేయిచున్న సందర్భంగా కావలి పట్టణంలో 3 గంటలకు అంబేద్కర్ బుద్ధ విహార్ నుంచి భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఈ ర్యాలీలో అంబేద్కర్‌వాదులు, శ్రేయోభిలాషులు, పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు. సామాజికవేత్త మాలకొండారెడ్డి, సంఘ జ్యోతి బీద్మాచార్యులు, అంబేద్కర్ యూత్‌ఫోర్స్, జీవన్, వంశీ, మధన్, సన్నీ, తదితరులున్నారు.

'శ్రీ సాయి' విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి-జలదంకి

ఇంటర్మీడియట్ ఫలితాలలో జలదంకి శ్రీ సాయి కాలేజీ విద్యార్థులు మండల స్థాయిలో టాపర్‌గా నిలిచారు. బుధవారం సాయంత్రం వెలువడిన ఫలితాలలో ఎంపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎం.యామిని 979 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. బైపిసి గ్రూపు నుండి కె.వినీల 955 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. సిఇసి గ్రూపు నుండి కె.నవ్య విద్యార్థిని 841 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచింది. మండల స్థాయిలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యంతో పాటు స్థానికులు అభినందించారు. విద్యార్థులు మండల స్థాయిలో టాప్పర్ ఫలితాలు సాధించినందుకు వారి తల్లిదండ్రులు ఆనందంతో స్థానికులు ఆనందోత్సవాలు నెలకొంది.

లేఅవుట్లలో ఎంపిడిఒ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి

గన్నేపల్లి, పుల్లాయపల్లి గ్రామ పంచాయతీలోని జగనన్న లేఅవుట్లను ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, హౌసింగ్ ఎఇ రామకృష్ణ బుధవారం పరిశీలించారు. ఈ సమావేశం సర్పంచ్ కల్లూరి శ్యామలాదేవి అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణాలు వెంటనే మొదలు పెట్టాలని బేస్మెంట్ నిర్మాణం ప్రారంభించి తొందరగా గృహం కట్టుకోవాలని తెలిపారు. అనంతరం పుల్లాయపల్లి గ్రామ పంచాయతీలోని గడప గడపకు మన ప్రభుత్వం పనుల పురోగతి మెరుగు గురించి కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల స్థాయిలో అవార్డు అందుకున్న పంచాయతీలలో పుల్లాయపల్లి ఉన్నందుకు సంతోషంగా ఉందని సర్పంచ్ శ్యామలాదేవి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి తేజలను ఎంపిడిఒ సన్మానించారు. కార్యక్రమంలో కటునాపల్లి పంచాయతీ కార్యదర్శి కరిముల్లా, పుల్లాయపల్లి కార్యదర్శి తేజ, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్, మండల కోఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం నిర్మిస్తున్న జగనన్న కాలనీ నిర్మాణాలను వేగవంతం పూర్తి చేయాలని బోగోలు మండలం గృహనిర్మాణ శాఖ అధికారి వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం బోగోలు కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. నిర్మాణానికి అవసరమైన వస్తువులను బోగోలు గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో దొరుకుతాయని, లబ్దిదారులు అలస్యం చేయకుండా నిర్మాణాలను పూర్తయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శులు చైతన్య, మహబూబ్ బాషా, టెక్నికల్ అసిస్టెంట్లు సునీల్, గృహనిర్మాణ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

సిరాజ్ మొఘల్‌కు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరిగిన సినిమా, టీవీ రంగాలు, ఇతర రంగాలలోని ప్రముఖులకు అవార్డులు ప్రదానోత్సవంలో కావలివాసి షార్ట్ ఫిలిం మేకర్, సినీనటుడు, నిర్మాత, రెవెన్యూ శాఖకు చెందిన విశ్రాంత తహశీల్దార్ సిరాజ్ మొఘల్‌కు అవార్డ్ లభించింది. వీరు ఈ రంగంలోనే కాక, పలు సామాజిక సేవలో తనవంతు సహకారం మందిస్తున్నారు. వీరు ఇప్పటి వరకు 32 షార్ట్ ఫిల్మ్‌లో నటించడమే కాక నిర్మాతగా 5షార్ట్ ఫిలిమ్స్ నిర్మించారు. సిబిఐ వర్సెస్ లవర్స్, ఆశాలో ఆశా పరిరిల్లు, ఐ రావణ పుణ్య దంపతులు వంటి పలు సినిమాలలో నటించారు. వీరు అందరికీ సుపరిచితులే. కార్యక్రమంలో సినీనటులు పూర్ణిమ, బాలాజీ, రాజేంద్ర, అప్పారావు, జర్నలిస్ట్ వినోద్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

గుండెపోటుతో మరణించిన బక్క రవీంద్రకు సర్పంచ్ కొల్లుబోయిన కృష్ణ పంచాయతీ కార్యదర్శి ఆర్థికసాయం అందజేశారు. బుధవారం మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామ సచివాలయంలోని గుడినేరవకు చెందిన బక్క రవీంద్ర గుండెపోటుతో మరణించడంతో మృతుని అంత్యక్రియల కోసం వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా రూ.10వేల నగదును మృతుని భార్య రాధాకు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, స్థానికులు పాల్గొన్నారు.

పుట్టిన రోజున పేదల మధ్య వేడుకలు

ప్రజాశక్తి-కావలి

హ్యాపీ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో గురువారం చిన్నారి ఘనంగా పేదల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి షేక్.ఖాదర్ బాషా - చాన్‌బేగం మనుమడు నాగూర్ షరీఫ్, మాహిరా ముద్దుల చిన్న కుమారుడు షేక్ ఆతీఫ్ 12వ జన్మదిన సందర్భంగా తాళ్లపాలెం ఆదరణ కేంద్రంలో వివిధ బాధితులు, కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేశారు. తదుపరి అందరికి బిరియాని పొట్లాలు పంపిణీ చేశారు. తదుపరి ఆదరణ కేంద్రం ఇన్‌చార్జ్ సుబ్బారావు, హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు ఘనిబాషా మాట్లాడుతూ చిరంజీవి ఆతీఫ్, పుట్టిన రోజును తాళ్లపాలెం, ఆదరణ కేంద్రంలో జరుపుకోవడం, చాలా సంతోషమని, ఆతీఫ్ ఉన్నతాధికారిగా ఎదగాలని, సుఖ సంతోషాలతో, బాగా చదువుకోని తల్లి దండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, నాగూర్ షరీఫ్, మాహిరా, అష్రాఫ్, ప్రియదర్శిని, మహిళా మండలి అధ్యక్షులు షేక్ ఖాదర్ బీ, సుబ్బారావు, సయ్యద్ ఘనిబాషా, కె.అరుణ్ కుమార్, దేవరకొండ విజయ్, ప్రభుత్వ ఆదరణకేంద్రం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో యూత్ హంగామా

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆర్ఎస్ఆర్ కళాశాలలో కార్నివాల్ పేరుతో యూత్ హంగామాను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో రకరకాల స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చదువుతోపాటు వ్యాపార మెళకువలు కూడా తెలుసుకోవడం అని అన్నారు. జ్యూక్ బాక్స్ సౌండ్‌తో కాలేజీ ఆవరణంలో ఉత్సవ వాతావరణం నెలకొంది, రింగ్ రాజా గేమ్ స్టాల్స్ బాగా ఆకట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఎ.ఒ ఆర్ రమణారెడ్డి, కన్వీనర్ వి.సునీల్ రెడ్డి, అన్ని విభాగాధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

నీరందించేలా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలంలోని రైతులకు నీరందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ రైతులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రెండో పంట వేసుకునేందుకు రైతులకు నీరందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో ముందుంటుందన్నారు. రైతులు కావాల్సిన విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీలో అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, యువ నాయకులు మేకల శ్రీను, నాయకులు గండూరి శ్రీను, ఎంపిటిసి ఏ కే సుందర్ రాజ్, మద్దిబోయిన శేఖర్‌యాదవ్, తోటపల్లి సాగర్, నాయబ్ రసూల్, మాజీ కంటేపల్లి కృష్ణయ్య, మైనార్టీ నాయకులు సమీవుల్లా, కోవూరు పల్లి రైతులు, నాయకులు తదితరులున్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

నాడు-నేడు పనులు జూన్ 12వ తేదీ నాటికి పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్‌వలీ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎంపియుపిఎస్ వెంకట్రావుపల్లి పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న పిల్లర్స్ గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన కొలతల ప్రకారం పిల్లర్స్ గుంతల వెడల్పు లోతు, పిల్లర్స్‌కు మధ్య నిడివి ఉండాలని, పిల్లర్స్ నిర్మించినప్పుడు తగుపాలలో సిమెంటు ఇసుక కంకర వేసే విధంగా ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్లు నాడు-నేడు కమిటీ సభ్యులు బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజెపిని ఓడించాలి : కాంగ్రెస్

ప్రజాశక్తి-ఆత్మకూర అర్బన్

మాట్లాడుతున్న మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తూ, ప్రజలపై పన్నులు వేస్తూ వారిని వేధిస్తుందని, అందుకు అనుకూలంగా వైసిపి, టిడిపిలు ఉన్నాయని, దేశంలో స్వపరిపాలన రావాలంటే అటు కేంద్రంలోనూ.. ఇటు రాష్ట్రంలోనూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన చారిత్రక ఆవశ్యకత ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెరెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి ప్రధాన కార్యదర్శి చేవూరి శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని ద్రోహం మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టిందని, కడప జిల్లాలో స్టీల్‌ప్లాంటుకు స్వస్తి పలికిందని విమర్శించారు. దుగరాజపట్నం ఓడరేవు ఊసేలేదని, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందన్నారు. పోలవరం ప్రశ్నార్థకమైందని, విశాఖ రైల్వేజోన్ ప్రస్తావనే లేదని, విశాఖ విజయవాడ మెట్రో రైల్ హుసేలేదని, ఆంధ్రుల ఆత్మాభిమానమైన విశాఖ ఉక్కును కాలగర్భంలో కలిపేసిందని దుయ్యబట్టారు. బిజెపి దేశాన్ని అప్పులు భారత్ చేసిందని తెలిపారు. 1947 నుంచి 2014 వరకు 67 సంవత్సరాలలో పండిట్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 13 మంది ప్రధానులు కాలంలో కేంద్ర ప్రభుత్వం రూ.46 లక్షల కోట్లు అప్పు చేయగా, కేవలం 8 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం అదనంగా రూ.109 లక్షల కోట్లు అప్పుచేసిందని తెలియజేశారు. బిజెపి దేశాన్ని అమ్మకానికి పెట్టిందని, ప్రభుత్వ రంగ సంస్థలైన విమానాశ్రయాలను, నౌకాశ్రయాలను, రైల్వే స్టేషన్లను అమ్మేస్తుందన్నారు. దీంతో దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడికి అందుబాటులోకి లేవన్నారు. డిసిసి అధికార ప్రతినిధి చేవూరు దేవకుమార్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి కే.రఘురాం ముదిరాజ్, పిసిసి ఉపాధ్యక్షులు సివి శేషారెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి చేవూరు శ్రీధర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెం నాగరాజు, పిసిసి సభ్యులు ఖాజా రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

గృహ సారథుల కృషి భేష్..

ప్రజాశక్తి-కొడవలూరు

వైసిపి సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు కొనియాడారు. రాష్ట్రంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కోటి గృహాలు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా నార్తురాజుపాలెం వీసీఆర్ అతిథిగృహంలో బుధవారం విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్. గృహ సారథులు ఎంతో చిత్త శుద్ధితో పని చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వంలో నిమగ్నమై ఉన్నా పార్టీ నాయకుల సహకారంతో నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. రాష్ట్రంలో పార్టీలకతీతంగా సిఎం సంక్షేమ పథకాలు అమలు చేయడం ప్రతీ ఇంటా ప్రభుత్వంపై సానుకూల స్పందన కన్పిస్తోందన్నారు. సీనియర్ నాయకుడు ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు సచివాలయ కన్వీనర్‌లు గృహ సారథులు సైనికుల్లా పనిచేయడం వల్లే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతమైందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, బి.గోవర్ధన్ రెడ్డి, సతీష్ రెడ్డి, నవీన్ రెడ్డి, సర్పంచ్ బి.సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలపై ప్రజలు అసంతృప్తి

- గుణవంతులకు ఓట్లు వేసి గెలిపించండి
- మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాజకీయాలపైనా, రాజకీయ నాయకుల పైనా.. ప్రజలందరికీ అసంతృప్తి పెరుగుతుందని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ ఆత్మీయ సమావేశం బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గూటూరి మురళి కన్నబాబు ఏర్పాటు చేశారు. వెంకయ్య నాయుడు గతంలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల నుంచి ఎంఎల్‌ఎగా పోటీచేసి ఉండటం వల్ల ఈ ప్రాంతంలో పలువురు పరిచయాలు ఉండటంతో పెద్దఎత్తున అభిమానులు తరలివచ్చి శాలువాలతో పూలబొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ రాజకీయాలలో నైతిక విలువలు పెరిగేలా ఓటు అనే ఆయుధంతో గుణవంతులను ఎన్నుకోవాలని తెలిపారు. ధనాన్ని, కులాన్ని కాకుండా గుణాన్ని చూసి ఓట్లు వేసి చట్టసభలకు పంపాలని చట్టసభలలో మంచి భాష మాట్లాడాలని ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి చర్చించాలని అప్పుడే రాజకీయాలకు విలువలు ఉంటాయన్నారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభలో హుందాగా వ్యవహరించడంతో పాటు సభను సచావుగా నిర్వహించిన తృప్తి ఉందన్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గూటూరు మురళి కన్నబాబు మాట్లాడుతూ గతంలో పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా వెంకయ్యనాయుడు ఉన్న సమయంలో లక్ష జనాభా ఉన్న మున్సిపాలిటీలకు టిడ్కో గృహాలు మంజూరు అనుమతులు లేకుండా ఆయన అప్పట్లో చొరవచూపి ఆత్మకూరు పట్టణానికి 1028 టిడ్కో గృహాలు మంజూరు చేయించారని అందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. టిడ్కో గృహాల మంజూరైన వారు ప్లకార్డులు ప్రదర్శించి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కర్నాటి ఆంజనేయులు రెడ్డి, సురేందర్ రెడ్డి, కరటంపాటి సుధాకర్, తాళ్లూరి గిరినాయుడు, మునిరెడ్డి, దావా పెంచల రావు, నందా ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి-వరికుంటపాడు

2024లో జరగనున్న ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేస్తానని విరువూరు గ్రామ ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన అధ్వర్యంలో గ్రామంలో 'మా నమ్మకం నువ్వే జగన్ జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నివాసాలను సందర్శించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఆనంతరం కరపత్రాలను పంచుతూ ఇంటింటికీ స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో మండల కన్వీర్ ఆంద్రా బాలగురువారెడ్డి, వైస్ఎంపిపి దేవనబోయిన మధు, మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్య, బూత్ కన్వీనర్ మస్తానయ్య, చిందే వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-కోవూరు : గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కోవూరు ఎంఎల్ఎ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మండలంలోని పడుగుపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ఎస్సీల ద్రోహి అని బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేబినెట్లో ఎస్సీలకి ఇచ్చారన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్నప్పుడు తన కేబినెట్లో ఒకరికి కూడా చంద్రబాబు ఎస్టీలకు అవకాశం కల్పించలేదన్నారు. రాష్ట్ర వ్యవసాయ సహాయక మండల సభ్యులు దోడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకష్ణారెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి, కాటంరెడ్డి దినేష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, నరసింహారెడ్డి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి : పోలంరెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు

కోవూరు నియోజకవర్గంలో వైసిపి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌కి స్పందిస్తూ, ప్రజాసమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేసేలా ప్రతిఒక్క టిడిపి నాయకుడు కార్యకర్త నడుము బిగించి, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుని కోవూరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరేయాలని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని నార్త్ రాజుపాలెంలోని స్వాగత్ కల్యాణమండపంలో దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి టిడిపి నాయకుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల్లో ఎన్నో ప్రజావ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ, సోషల్ మీడియ వేదికగా టిడిపి పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. మనం కూడా టెక్నాలజీని వాడుకుని ప్రజల్లోకి పోవాలని దానిలో భాగంగా మన టిడిపి యాప్ ప్రారంభించడం జరిగిందన్నారు .టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ఈ యాప్ ని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం కోసం సైనికుల్లా కష్టపడాలన్నారు. కార్యక్రమంలో మనోరమ, ఐటిడిపి పార్లమెంట్ కోఆర్డినేటర్ రసూల్, టిడిపి మండలాధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, చెముకుల కష్ణచైతన్య, వీరేంద్రచౌదరి, ఇంతా మల్లారెడ్డి, చెముకుల శ్రీనివాసులు, శేషయ్య, 5 మండలాల నాయకులు పాల్గొన్నారు.

సహకార బ్యాంకుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రాష్ట్రంలో సహకార బ్యాంకుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డిపాలెంలోని వవ్వేరు కో-ఆపరేటివ్‌రూరల్ బ్యాంకును సందర్శించి, బ్యాంకు కార్యకాలాపాలను గురించి పాలకవర్గ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, బుచ్చిరెడ్డిపాలెం వవ్వేరు కో- ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ ఎంతో చరిత్ర కలిగిన బ్యాంకు అని, కోఆపరేటివ్ రంగంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2వ స్థానంలోను, నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి స్థానంలో బ్యాంకు నిలిచిందన్నారు. అన్నీ రంగాల్లో ఈ బ్యాంకు ముందంజలో ఉండటం సంతోషకరమన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంకు, వవ్వేరు కో ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ రెండు బ్యాంకులు రైతాంగానికి సేవలందించడంలో ముందు వరుసలో ఉండటం ఆనందించాల్సిన విషయమన్నారు. ముఖ్యంగా కో-ఆపరేటివ్ రంగానికి సంబంధించి బ్యాంకులు ఎప్పుడైతే ఆరోగ్యకరంగా, బలంగా ఉంటాయో రైతాంగానికి గాని ఇతర వర్గాల వారికి సేవచేసే అవకాశం కలుగుతుందన్నారు. రానున్న రోజుల్లో అన్నీ బ్యాంకులకు ఏవిధంగా నైతే ప్రోత్సాహం, సహకారం అందిస్తామో అదేవిధంగా స్థానిక శాసన సభ్యుల ఆలోచనల మేరకు వవ్వేరు కోఆపరేటివ్ రూరల్ బ్యాంకుకు కూడా పూర్తి స్థాయిలో ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ బ్యాంకు ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సహకార శాఖాధికారి సుధా భారతి, డివిజనల్ సహకార శాఖాధికారి తిరుపాల్ రెడ్డి, తహశీల్దార్ సుధీర్, పాల్గొన్నారు.

CUB సిటీ యూనియన్ బ్యాంకు
వేదాయపాళెం, నెల్లూరు ఫోన్ నెం : 7305049126

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు హామీ పై తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు, రిజిష్టర్డు కాషన్ అండ్ డిఫాల్ట్ నోటీసు మరియు (రిజిష్టరు వేలం నోటీసుల ద్వారా తెలియపరచిన దర్మిలా సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతి పదికన, బ్యాంక్ నిబంధనల ప్రకారం తేది: 08-05-2023 ఉదయం 11 గం॥లకు మా బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. ఈ నోటీసు ఖాతాదారుడు మరణించిన యెడల వారి వారసులకు ఈ క్రింది ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకుగాని,వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకుగాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేని యెడల ధరావత్తు కోల్పోవుదురు. వేలము ద్వారా లభించిన డబ్బులను మీ యొక్క ఖాతాలో జమపరచడం జరుగుతుంది. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకీ పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

వ.నెం	లోన్ ఖాతా నెం.	లోన్ తేది	ఖాతాదారుని పేరు & చిరునామా	బరువు (గ్రా॥లో
1.	502112153001965	15-3-2022	దుర్గాల సుజాత, డోర్ నెం.12/455 ఈద్గామిట్ట, నెల్లూరు.	14.5
2.	502112022806342	7-12-2020	వలపు జగదీష్, C/o లక్ష్మీ కంప్యూటర్స్, డోర్ నెం.26-2-790, వేదాయపాళెం, నెల్లూరు	35.4

స్థలం : నెల్లూరు
తేది : 27-04-2023
సం/- బ్రాంచి మేనేజర్
సిటీ యూనియన్ బ్యాంకు లిమిటెడ్, వేదాయపాళెం, నెల్లూరు